మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన కలెక్టర్

## నిర్వహణ కమిటీని ఏర్పాటు.. పార్క్‌ను శుభ్రం చేయించాలని కమిషనర్ ఆదేశం



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కోస్గి పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పార్క్ అభివృద్ధి కోసం గుర్తించబడిన భూములను చూశారు. వాటిలో వేణుగోపాల్ స్వామి ఆలయ భూమి 6 ఎకరాలు (కొడంగల్ రోడ్డు, కుడి వైపు) సెరి కల్చర్ రోడ్డు6 ఎకరాలు (ప్రస్తుత మినీ గ్రౌండ్) శివాజీ జంక్షన్ హాస్పిటల్ రోడ్డు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అమ్మవారు ఆలయానికి 3 ఎకరాలు (మైనస్ 1.20 గుంటలు) 0.26 గుంటలు (మునిసిపల్ వాణిజ్య భవనం కోసం ప్రతిపాదించబడింది) మహబూబ్ నగర్ రోడ్డు నుండి శివాజీ విగ్రహం 1 ఎకరం స్థలాన్ని పరిశీలించారు. అలాగే బ్యాడ్మింటన్ కోర్టు సందర్శన చేశారు. కోర్టుకు వెళ్ళే రోడ్డు గుర్తులు, డివైఏస్‌ఓ సందర్శించడానికి, నిర్వహణను ప్లాన్ చేయడానికి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మున్సిపల్ పార్క్ ను సందర్శించారు. పార్క్‌ను శుభ్రం చేయించాలని, ఆట వస్తువులు,పరికరాలను సరిగ్గా ఏర్పాటు చేయాలని కమిషనర్ నాగరాజును సూచించారు. భూమి కేటాయింపు పార్క్ అభివృద్ధి ప్రణాళికలపై తదుపరి చర్య బ్యాడ్మింటన్ కోర్టు కోసం నిర్వహణ కమిటీ ఏర్పాటు, పార్క్ శుభ్రత పరికరాల సెటప్‌ను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఏసీబీ వలలో భూత్పూర్ ఆర్ఐ

- కల్యాణలక్ష్మి వెరిఫికేషన్‌కు రూ.4వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం



ఏసీబీకి చిక్కిన భూత్పూర్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలసుబ్రమణ్యం

**భూత్పూర్,ఆగస్టు 1,ప్రభాతవార్త :** భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ముందెన్నడూ లేని విధంగా తొలిసారిగా ఓ ఆర్ఐ ఏసీబీకి ట్రాప్ అయిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం భూత్పూర్‌లో చోటుచేసుకుంది. ఏసీబీ మహబూబ్‌నగర్ యూనిట్ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ మీడియాకు తెల్పిన వివరాల ప్రకారం భూత్పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం కల్యాణలక్ష్మి దరఖాస్తును పరిశీలించేందుకు లబ్ధిదారుని నుంచి తొలుత రూ.8వేలు డిమాండ్ చేశాడు. చివరకు రూ.4వేలకు బేరం కుదుర్చుకుని శుక్రవారం రోజున లబ్ధిదారుని నుంచి రు.4వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎంఆర్ఐ బాలసుబ్రమణ్యంను అదుపులోకి తీసుకుని అతనిని విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నామని ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు లంచం అడిగితే సమాచారమివ్వండి పనులు చేయడంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఎవరైన ప్రజలు,లబ్ధిదారుల నుంచి లంచం అడిగితే తమ కార్యాలయానికి 9440446106 నెంబరు వాట్సాప్ ద్వారా తెల్పాలి లేదా 1064టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని, సమాచారం తెల్పినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ తెలిపారు.

# మినరల్ (లెస్) వాటర్



- ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టేలా ప్లాంట్ల నిర్వహణ
- నిబంధనలకు మంగళం..
- పట్టించుకోని అధికారులు
- మినరల్ ప్లాంట్ల మ్యాపింగ్‌కు ఆదేశాలిచ్చినా చర్యలు శూన్యం
- గ్రామాలకు పాకుతున్న మినరల్ వాటర్ ప్లాంట్లు
- ట్రస్టుల పేరుతో భారీగా ఏర్పాటు అనుమతుల్లో అవినీతి

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మినరల్ వాటర్ ప్లాంట్లకు అనుమతులనేవి పట్టణాల్లో అయితే కార్పొరేషన్‌లోని ప్రజారోగ్యశాఖ పరిధిలోనూ, గ్రామీణ ప్రాంతాల్లో అయితే పంచాయతీల పరిధిలోనూ ఇస్తారు. అయితే, ముడుపులు అందుకుంటున్న చాలామంది అధికారులు ఇబ్బడిముబ్బడిగా అనుమతులిచ్చేస్తున్నారు. ఆ తర్వాత.. మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రమాణాలతోనే పనిచేస్తున్నాయా? నీటి పరీక్షలు జరుగుతున్నాయా? మినరల్ వాటర్ ఆరోగ్యకరమైనదేనా? బాటిళ్ల ప్యాకింగ్‌లో మినరల్ వాటర్ తయారీకి అవసరమైన పద్ధతులు పాటిస్తున్నారా? లేదా? అనే పరిస్థితి లేకుండా పోతోంది. నగరాలు, పట్టణాల్లో కార్పొరేషన్, మున్సిపాలిటీ ప్రజారోగ్య శాఖలు కానీ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది కానీ తనిఖీలు చేస్తున్న ఉదంతాలే లేవు. నారాయణపేట జిల్లాలో దాదాపు 200కుపైగా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు సమాచారం. వీటిలో చాలావరకు అనధికారికమే.

### ట్రస్టుల పేరుతో..

గ్రామీణ ప్రాంతాల్లోనూ మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు పెద్ద ఎత్తున జరుగుతోంది. వీటిలో చాలావరకు ట్రస్టుల పేరుతో ఏర్పాటుచేసినవే. ట్రస్టుల పేరు చెబితే త్వరగా అనుమతులు రావటంతో పాటు కొన్నిరకాల ప్రయోజనాలు కలుగుతాయి. ఏడెనిమిదేళ్లలో ఇలాంటివి భారీ సంఖ్యలో ఏర్పాటయ్యాయి.



### పారిశుధ్యం అధ్వానం..

మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వహణ ఘోరంగా ఉంటోంది. పారిశుధ్యం మచ్చుకు కూడా కనిపించట్లేదు. మినరల్ వాటర్ బాటిల్స్ శుభ్రత సక్రమంగా జరగట్లేదు. సాధారణంగా మినరల్ వాటర్ బాటిళ్ల ను ఒకసారి ఉపయోగించిన తర్వాత వేడినీటితో శుభ్రం చేయాలి. కానీ, అలా జరగటం లేదు. కొన్నిచోట్ల అయితే నాలుగైదు రోజుల కోసారి బాటిళ్ల శుభ్రం చేస్తున్నారు. నీటిని క్యాన్‌లో నింపిన తర్వాత సీల్ వేయాలి. అలా కాకుండా మార్కెట్‌లో లభించే సాధారణ సీల్స్‌ను వాడేస్తున్నారు. పదేపదే వాటినే రీ సైకిల్ చేస్తున్నారు.

### మినరల్ కాంపోనెంట్స్ విషయంలో అశ్రద్ధ..

మినరల్ వాటర్ తయారీకి ఉపయోగించే కాంపోనెంట్స్ మిశ్రమం విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వాటివల్ల రక్షిత మంచి నీరు విషతుల్యమవుతోంది. కాంపోనెంట్స్‌ను నిర్ణీత ప్రమాణంలో కాకుండా ఎక్కువ కలుపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



### లెక్కాపత్రమేదీ..?

జిల్లాలో ఎన్ని మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయన్న లెక్క కూడా అధికారుల వద్ద లేదు. ప్రజలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటు పడ్డారు.. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటుపడ్డారు. ఆరోగ్యం కోసమని తాగుతున్న మినరల్ వాటర్ తర్వాత రోజుల్లో అనారోగ్యాల బారిన పడేలా చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. నారాయణపేట జిల్లాలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జననివాసాల – మిగతా4లో..

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై సమీక్ష సమావేశం



సమావేశానికి హాజరైన అధికారులు




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల టౌన్ ఆగస్టు1, ప్రభాతవార్త:** గురుకులాలు, సంక్షేమ శాఖల వసతి గృహాలలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బియం.సంతోష్ హెచ్చరించారు. ఉండవల్లి జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన ఘటనపై డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిర్లక్ష్యం వహించిన ఇతర సంబంధిత అధికారులకు కూడా మెమోలు జారీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా భద్రతా,మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. తహసిల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తహసిల్దార్, ఎంపీడీఓ, పోలీస్ అధికారులకు తెలియపరచాలని, తహసిల్దార్ మండల స్థాయి మెజిస్ట్రేట్ కాబట్టి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా తీవ్ర సమస్యలు తలెత్తితే ఇట్టి విషయాన్ని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, హాస్టల్స్ ప్రాంగణాలలో అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలని, ముఖ్యంగా బాలికల హాస్టల్స్ విషయంలో మరింత నిఘా పెట్టాలన్నారు. ఎల్లవేళల అదుబాటులో ఉంటాం జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, వసతిగృహాల ప్రతి విషయం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అధికారుల నిర్లక్ష్యం, ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి రావడం జరిగిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టలో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు. విద్యా వ్యవస్థలో బయటి వారికి అనుమతించకూడదని, వసతి గృహాల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే పాఠశాలల ఆవరణలో స్థానికులు రాత్రిపూట మద్యం త్రాగడంవంటి చర్యలు పాల్పడే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలస్థాయిలో అధికారులు,పోలీసు విభాగం పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపుకలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,స్పెషల్ డిప్యూటీకలెక్టర్ శ్రీనివాసరావు,ఆర్డీఓ అలివేలు,అన్నిమండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు,స్పెషల్ ఆఫీసర్స్,విద్యాశాఖ అధికారులు,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న

# గోవులను పట్టివేత...

## ఆశ్రమానికి తరలించిన యువకులు

**ఆత్మకూర్ ఆగస్టు1, ప్రభాతవార్త:** ఆత్మకూర్ మండలంలోని బాలకృష్ణ పురం గ్రామ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా దాదాపు 40గోవులను అక్రమంగా తరలిస్తుండగా హిందూ వాహిని కార్యకర్తలు ఒక గంట కనిపెట్టి చాకచక్యంగా పట్టుకుని మండలంలోని పిన్నంచెర్ల గ్రామ శివారులో గల గోవుల ఆశ్రమ శాఖ తరలించారు. ముందస్తు సమాచారం ప్రకారం మండలంలోని వివిధ గ్రామాల నుండి సేకరించిన గోవులను కలేబాలకు తరలిస్తుండగా వాహనాన్ని వెంబడించి పట్టుకొని గోవులను రచించినట్లుగా హిందూ వాహిని సంస్థ నాయకులు అశోక్ నంద మరియు అరుణ్ గౌడ్, పిన్నంచర్ల గ్రామానికి చెందిన రకు తదితరులు విలేకరులకు తెలిపారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని ఆత్మకూరు పోలీసులకు సమాచారం అంది చదివే కాకుండా గోవులను తరలిస్తున్న వాహనాన్ని వెంబడించి హిందు వాహిని సంస్థ ఆధ్వర్యంలో గోవులను రక్షించినట్లుగా వారు తెలిపారు. గత ఏడాది కాలంగా మూడు పర్యాయాలు గోవులను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కలేబాలకు గోవులను తరలించకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



రక్షించిన గోవులను పిన్నంచర్ల గ్రామ శివారులో ఆశ్రమంలో వదిలిన దృశ్యం



విద్యార్థులతో మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు

## ప్రతి ఒక్కరూ

# ఒక మొక్క నాటాలి

### వనమహోత్సవంలో పాల్గొని మాతృమూర్తి రాములమ్మ పేరుతో మొక్క నాటిన మంత్రి

**మక్తల్ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో చైతన్యం నింపిన మాటలు మొక్కను చూసేటప్పుడల్లా తల్లి గుర్తొస్తుంది మంత్రి భావోద్వేగ పిలుపు కన్నతల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తానని అన్నారు. మక్తల్ మండలంలోని సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన – మిగతా4లో..

## మోడల్ స్కూల్

# ప్రిన్సిపల్, పీడీ సస్పెండ్

**ధన్వాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడ మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు రాస్తారోకో నిర్వహించడంపై క్రమశిక్షణా చర్యల కింద మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉమై ఆస్రా, పీడీ తులసీదాసును సస్పెండ్ చేస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇన్చార్జ్ ప్రిన్సిల్‌గా కృష్ణమూర్తిని నియమించారు. క్రమశిక్షణా రాహిత్యం వల్ల ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి

# ఉచితంగా ఇసుక



వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న అదనపు కలెక్టర్లు

**గద్వాల టౌన్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు . శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక బుకింగ్ విధానంపై రాష్ట్ర స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పేదలకు స్వంత ఇల్లు కల్పించే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రియాశీలకంగా అమలవుతోందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ఇసుకను పూర్తిగా ఉచితంగా సరఫరా చేయాలని – మిగతా4లో..

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి



రేషన్‌కార్డులు అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**ఊట్కూర్,ఆగస్టు 1 ప్రభాతవార్త :** పేదలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు మంజూరుచేశారని, మళ్ళీ ఇన్నేళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకు అతీతంగా ఇస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కేవలం అర్హతను, పేదరికాన్ని మాత్రమే చూస్తుందని, ముఖాలు చూసి బొట్టు పెట్టే రకం తాము కాదని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లు,నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఊట్కూర్ మండలానికి మంజూరైన 1261కొత్త రేషన్ కార్డులు, 122 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లతో పాటు మండలానికి చెందిన 14 మంది భూ నిర్వాసితులకు 50 లక్షల నష్టపరిహారం చెక్కులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఉట్కూర్ మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. గత పాలకులు ఉట్కూర్‌కు సాగు నీరు తీసుకు వస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉట్కూర్ మండలానికి రూ.25 కోట్ల నిధులతో 500ఇండ్లు మంజూరుచేశానని, అవి తొందరగా పూర్తిచేసుకుంటే అదనంగా మరో500ఇండ్లు మంజూరుచేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇండ్ల మంజూరు,నిర్మాణవిషయంలో ఎవరైనా ఒక్క పైసా అడిగినా నేరుగా తనకు ఫోన్‌చేయాలన్నారు. అలాగే ఇంకా రేషన్‌కార్డులు రాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అర్హత కలిగిన వారు ఉంటే మరో 1000 రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. పేదల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే అయ్యానని, ఎమ్మెల్యే అంటే కొమ్ములు ఉండవని చెప్పారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే ఎమ్మెల్యే బాధ్యత అన్నారు. గేట్ల ముందు – మిగతా4లో..

## అమ్మవారి ఆలయంలో

# ఆభరణాల చోరీ..



గర్భగుడి తలుపులను తొలగించిన దృశ్యం

**చిన్న చింతకుంట, ఆగస్టు1 ప్రభాతవార్త :** శ్రీ గంగా భవాని ఆలయంలో వెండి, బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై రామ్‌లాల్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని శ్రీ గంగాభవాని ఆలయంలో గర్భగుడి ఇనుప తలుపులకు వేసిన తాళాన్ని విరగొట్టి గుర్తుతెలియ వ్యక్తులు అమ్మవారి అలంకరించే బంగారు ఆభరణాలైన ముక్కెర,గొలుసు,పుస్తెలతాడు కలిపి 10 గ్రాములు దీని విలువ రూ.80 వేలు, వెండి ఆభరణాలైన – మిగతా4లో..

## పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**నవాబుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూచూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 'మౌలిక సదుపాయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి వసతి, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారాన్ని మెనూ ప్రకారం అందించాలని అన్నారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరామ్ నాయక్, ఎంపిఓ నజీర్ అహ్మద్, ఏపీవో జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు టీచర్లు ఉన్నారు.



పాఠశాలలో మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్

## ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే మాట తప్పకుండా నిలబెట్టుకుంటుంది అని దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లుకు ఎమ్మెల్యే జీఎంఆర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో మాట ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పేదలేవరికి ఒక్కఇల్లు ఇవ్వలే, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే అని గుర్తుచేశారు. అనేక సంక్షేమ అభివృద్ధి,కార్యక్రమాలు, అమలుచేస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పెనుబందమైందని దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కాంగ్రెస్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం, పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1979,80 సంవత్సర పూర్వ విద్యార్థులు, పేరూరు పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ చేశారు. శుక్రవారం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పద్మ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో 197980 సంవత్సరం పూర్వ విద్యార్థులు వీరేష్, జలంధర్, లక్ష్మణ్, మరియు పూర్వ విద్యార్థులందరూ కలిసి, విద్యార్థులకు క్రీడా సామాగ్రులైన క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, వాలీబాల్స్, రింగ్‌బాల్స్, మరియు క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించడం, పూర్వ విద్యార్థుల కృషి చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించి, పేరూరు పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. అనంతరం 197980 సంవత్సర పూర్వ విద్యార్థులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, మరియు ఉపాధ్యాయ బృందం, పేరూరు గ్రామ ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిల్లా సాగర సంఘం ఉపాధ్యక్షుడు ఆర్‌సి. శ్రీనివాస్ సాగర్, ఆర్. సురేష్, విజయ్ కుమార్, పి. రాజగోపాల్ రెడ్డి, ఎం. నాగిరెడ్డి, ఎం.చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**ఆత్మకూరు ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలో ఎరువులు విత్తనాలు డీలర్లు రైతులకు కృత్రిమ కొరత సృష్టించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం రోజు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎరువులు మరియు విత్తనాల డీలర్ల దుకాణాలను ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు మరియు ఎరువులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువగా విక్రయించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతినిత్యం విక్రయించిన ఎరువులు విత్తనాలకు సంబంధించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మహేశ్వరి ట్రేడర్స్, ధనలక్షి ్మ ట్రేడర్స్, సాయిబాబా ట్రేడర్స్ దుకాణాలను సందర్శించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.



ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

## ఆర్డీవో చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**నారాయణపేట టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న దామరగిద్ద మండలం లింగ రెడ్డి పల్లి గ్రామ రైతులకు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో11 మంది రైతులకు 26.5లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను ఆర్డిఓ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, దామరగిద్ద పిఏసిఎస్ అధ్యక్షులు పుట్టి ఈదప్ప, కాంగ్రెస్ పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షులు బాల్‌రెడ్డితో పాటు ముఖ్యనాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నోఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో నెరవేర నుందన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఎకరాకు 14 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని. అదనంగా వస్తే రైతులకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుపతయ్య, నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్ రంజిత్ కుమ్మరి, శ్రీనివాస్‌తో బాటు తదితరులు ఉన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ

## యూరియాను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**అమరచింత ఆగస్టు 1,ప్రభాతవార్త:** రైతులకు సంబంధించిన యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులు కొనుగోలు చేయాలని డీలర్లు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ హెచ్చరించారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. అలాగే ఎరువుల దుకాణంలో యూరియా స్టాక్‌ను రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని రైతులకు యూరియాను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన రైతులను కోరారు. అలాగే ప్రతి ఎరువుల దుకాణం దగ్గర స్టాకు సంబంధించిన బోర్డుతోపాటు ధరల పట్టిక సూచికను ఏర్పాటు చేసుకోవాలని ఆయన డీలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, అరవిందు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అడ్మిషన్ దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** హైదారాబాద్ పబ్లిక్ స్కూల్ అడ్మిషన్ కొరకు అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధిఖారి కట్టం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 8 వరకు గడువు ఉన్నట్లు గడువులోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.1వ (ఒకటవ) తరగతిలో ప్రవేశం కోరువారు బాల బాలికలకు హైదారాబాద్‌లోని రామంతపూర్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అడ్మిషన్ కల్పించడం జరుగుతుందని ఇంతకు పూర్వం కుటుంబంలో హైదారాబాద్ పబ్లిక్ స్కూల్ అడ్మిషన్ పొందిన కుటుంబంలోని వారు ఉంటే అట్టి వారు అనర్హులని దరఖాస్తు దారు యొక్క కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారికి 1.50 లక్షలు పట్టణ ప్రాంతాల వారికి రెండు(02)లక్షలు మించరాదని 1వ, తరగతిలో చేరగోరు వారి పుట్టిన తేది 1.6.2018 నుండి 31.5.2019 లోపు జన్మించిన వారుమాత్రమే అర్హులని, నారాయణ పేట జిల్లాకు ఒక సీటు కేటాయించడం జరిగిందని ఒకరి కంటే ఎక్కువమంది దరఖాస్తు చేసుకుంటే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 10న లక్కి డిప్ నిర్వహించి ఒకరికి అడ్మిషన్ కల్పించబడునని ఆయన జరుగుతుందని ఆయన తెలిపారు. కావున మీసేవ ద్వారా పొందిన భర్త్ సర్టిఫికేట్, కులం ఆదాయం, తదితర ధృవపత్రాలు కలిగి ఉండి తప్పనిసరిగా దరఖాస్తుకు జతపర్చాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పేద గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసుకొని అనవసరంగా డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన ప్రసవాలు జరుగుచున్న విష యాన్ని గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణుల ఈడిడి రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్త పరీక్షల రిజిస్టరు ను పరిశీలించారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఆశా కార్యకర్తతో మాట్లాడి ఆశా ద్వారా పి.హెచ్.సి. కి తీసుకొచ్చిన గర్భిణుల వివరాలు, వారికి చేయించిన ఎ. ఎన్.సి పరీక్షలు, ఎక్కడ ప్రసవాలు జరిగాయి వంటి విషయాల పై వివరా లు అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణుల ప్రసవాలకు అవసం^మైన మౌలిక సదుపాయాలు, వైద్యులు అందుబాటులో ఉన్నారని అలాంటప్పుడు గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్లి డబ్బులు ఖర్చించేసుకోవడం అనవసరం అనే విషయాన్ని గర్భిణులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణికింసకాలంలో ఎ.ఎన్.సి చికిత్సలు చేయించడం, రక్తహీనత రాకుండా ఎప్పటికప్పుడు మందులు, పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసే విధంగా చూడాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము, జలుబు, ఒళ్ళనొప్పులతో వచ్చే రోగులకు అందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్ కు పంపించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఉన్నారు.



పెబ్బేరు ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు. తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, తహసిల్దార్ మురళి గౌడ్, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్

## సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు

**గద్వాల టౌన్ ఆగస్టు1, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో పని చేయాలని అన్నారు. ఆశ వర్కర్ల వద్ద జ్వరం, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. దోమల నివారణకు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్, కిరోసిన్ వంటివి వినియోగించాలని, గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించాలన్నారు. వైద్యసిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. యూరియా గోదాంలో ఆకస్మిక తనిఖీలు.... రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. గద్వాల్ మండలంలోని గంజిలో ఉన్న చిన్న కిష్టయ్య ట్రేడింగ్ కంపెనీ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, యూరియా స్టాక్, నాణ్యత, ఈపాస్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రైతు నుండి ఆధార్ వివరాలు సేకరించి మాత్రమే యూరియా విక్రయాలు జరగాలని, అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల మొత్తం నిల్వలు, వినియోగ వివరాలతో సమగ్ర నివేదికను తక్షణమే ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఏవైనా కొరతలు ఉంటే, వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్షి ్మ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానలో వైద్య సిబ్బందికి ఆదేశిస్తున్న కలెక్టర్

### పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపుకు

## ప్రత్యేక యాప్ రూపొందించిన రాష్ట్ర విద్యాశాఖ

**ఉప్పునుంతల, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పని చేయుచున్న ఉపాధ్యాయ సిబ్బందికి శుక్రవారం నుంచి ముఖ గుర్తింపు హాజరును రాష్ట్ర విద్యాశాఖ ప్రారంభించారు. దీనికోసం ఎఫ్ఆర్ఎస్‌యాప్‌ను రూపొందించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించడంతో విద్యాశాఖలో పలుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఏడాది స్కూలు ప్రారంభించిన రోజులు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. నాణ్యమైన విద్య కోసం గత వేసవిలో ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు తరచు విధులకు దుమ్మాకొడుతూ ఇతరత్రా పనులలో నిమగ్నం అవ్వడంతో పాఠశాల విద్య కుంటుపడుతోందని ఆరోపణలు రావడంతో వీటన్నిటిని చెక్ పెట్టెందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్య కోసం ఆగస్టు1వ తేదీ నుంచి ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు ద్వారా హాజరును నమోదు చేశారు .గతంలో విద్యార్థులకు మాత్రమే ఈ హాజరును తీసుకునేవారు ప్రస్తుతం ఉపాధ్యాయులకు వర్తింపజేయడంతో వారి సకాలంలో పాఠశాలకు చేరుకొని ముఖ గుర్తింపు హాజరును వేయవలసి ఉంటుంది .అదేవిధంగా సాయంత్రం వేళలో ముఖ గుర్తింపు హాజరుతోనే పాఠశాల నుంచి బయలు దేరవలసి ఉంటుంది దీంతో ఉపాధ్యాయుల హాజరు శాతం మెరుగు పడటంతో పాటు ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతోందని పలువురు అంటున్నారు. ఉపాధ్యాయ సంఘాల సైతం ఈ హాజరును స్వాగతిస్తూ, ప్రజల్లో ఉన్న అపనమ్మకం తొలగిపోయే అవకాశం మెరుగ్గా ఉంది. కొంతమంది రాజకీయ పలుకుబడితో పాఠశాలలకు దుమ్మా కొట్టే వారికి ఇది పెద్ద చెక్కు పెట్టినట్లు అయింది.

## గ్రామ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలి

### దేవరకద్ర మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డి

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జీ .మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అధ్యక్షతన దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశం బస్వాయి పల్లి, జీనుగురాల, లక్ష్మిపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి మాట్లాడుతూ బస్వాయి పల్లి, లక్ష్మిపల్లి, జీనుగారాల గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మండల, జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతంగా ఉండాలంటే కార్యకర్తల బలమే ప్రధానమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో 80 శాతం, 18 నెలలకే అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ మూడు గ్రామాలలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు పర్యటించి, దేవరకద్ర మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, జరిగిన అభివృద్ధిని వివరించి, తదనంతరం బస్వాయి పల్లి, లక్ష్మిపల్లి, జీనుగురాల గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకుని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాము అని మండల నాయకులు తెలియజేశారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రమౌళి, కుమ్మరి రాంబాబు, ఉసనప్ప, సత్యనారాయణ, జాఫర్, పూర్ణిత, జైపాల్ రెడ్డి, కోన రాజశేఖర్, బస్వాయిపల్లి, లక్ష్మిపల్లి, జీనుగరాల గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మండల సమన్వయ కమిటి నిర్వహిస్తున్న దృశ్యం

## సృజనాత్మకతకు పదును పెడుతున్న పాపిశెట్టి సుప్రీత్

### సౌరశక్తి సైకిల్ నుంచి విద్యుత్ డెకరేషన్ బల్బుల వరకు .. నూతన ఆవిష్కరణలతో ఆశ్చర్యపరుస్తున్న బాల మేధావి

**ఉప్పునుంతల, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెంది న బాల మేధావి పాపిశెట్టి సాయి సుప్రీత్ తన సృజనాత్మకతను ఆధారంగా చేసుకొని ఆవిష్కరణల ద్వారా తన ప్రతిభను నిరూపించుకుంటూ ముందుకెళ్తున్నాడు. మండల కేంద్రానికి చెందిన పాపిశెట్టి కల్పనమధుసూదన్ దంపతుల కుమారుడు సుప్రీత్ ప్రస్తుతం జోగులాంబ జిల్లా అలంపూర్ సమీపంలో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఇతడు చిన్ననాటి నుంచి తనకు చుట్టుపక్కల కనిపించే నిరుపయోగ వస్తువులను సరికొత్తగా ఉపయోగించి వినూత్నమైన వస్తువులను తయారుచేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తూ వస్తున్నాడు. గతంలో సౌర శక్తితో నడిచే సైకిల్‌ను స్వయంగా రూపొందించి తన మేధాశక్తిని నిరూపించుకున్నాడు. సూర్యరశ్మిని విద్యుత్ శక్తిగా మార్చి, అదే శక్తితో సైకిల్‌ను నడిపే విధంగా చేసిన అతని ఆవిష్కరణ స్థానికంగా పెద్ద స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం మరో కొత్త ఆవిష్కరణతో సుప్రీత్ తన ప్రతిభను మరింత పదునుపెట్టి చూపిస్తున్నాడు. ఈసారి బ్యాటరీ శక్తితో పనిచేసే విద్యుత్ డెకరేషన్ బల్బులను తానే స్వయంగా రూపొందించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ వెలుగునిస్తూ, తక్కువ శక్తిని వినియోగించేలా రూపొందించాడు. ఈ బల్బులు వివిధ రంగుల్లో మెరిసేలా, అర్థవంతమైన అలంకరణల కోసం ఉపయోగపడేలా డిజైన్ చేయడం విశేషం. సుప్రీత్ ఉత్సాహం, ఆవిష్కరణ పట్ల ఉన్న ప్రేమ, చిన్న వయస్సులోనే సమస్యలను పరిష్కరించే ఆలోచనా విధానం చూస్తే, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తగా ఎదగగలడని స్థానిక విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. అతని ఈ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సుప్రీత్ లాంటి చిన్నారుల ఆవిష్కరణలు మన సమాజానికి కొత్త మార్గదర్శకత్వాన్ని చూపిస్తున్నాయి. అయన అటువంటి ప్రతిభావంతుల కల్పన లకు తోడుగా మారితే, భవిష్యత్ భారత్‌కు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మేధోమథనం తప్పదు.



బ్యాటరీ శక్తితో పనిచేసే విద్యుత్తు డెకరేషన్ బలుపులను వెలిగిస్తున్న పాపిశెట్టి సుప్రీత్

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

### అందించిన గౌని అమరేశ్వర్ రెడ్డి

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన గుజ్జుల చిన్న సత్తన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి మృతిని కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, సంజీవ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

### బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేటటౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రా త్మకమని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా అసెంబ్లీ స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు మూడు నేలల్లోపు నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికీ కాంగ్రెస్ పార్టీ అనేక మార్పులు చేయడమే కాకుం డా దానిని దుర్వినియోగం చేసిందనీ విమర్శించారు. అలాగే బిఆర్ఎస్ సైతం పార్టీ ఫిరాయింపులను సమర్థించుకుంది అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అదేపని చేస్తున్న దన్నారు. అసెంబ్లీ స్పీకర్ సుప్రీం కోర్టుకు అనుగుణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు.

## అలంపూర్ ఏరియా ఆసుపత్రిలో

## వైద్యాధికారుల కాంట్రాక్టు నియామకాలు

**గద్వాలటౌన్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కాంట్రాక్ ప్రాతిపదికన వైద్య పోస్టుల నియామకం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రమేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అల్లంపూర్ ఏరియా ఆస్పత్రిలో అవసరమైన గైనకాలజిస్ట్ 2, జనరల్ సర్జన్ 2, జనరల్ మెడిసిన్ 2, అనస్థిటిస్ట్ 2, ఈ ఎన్ టి 1, ఆర్థోపెడిక్ 1, పాథాలజిస్ట్ 1, సైక్రియాటిస్ట్ 1, డెర్మటాలజిస్ట్ 1 అలాగేఅలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జనరల్ మెడిసిన్1, పెడియాట్రిసియన్ 1, జి డి ఏం ఓ లు, ఏంబిబిఎస్ 2 కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు ఈనెల 07 తేదీన అలంపూర్ ఏరియా హాస్పిటల్, అలంపూర్ క్రాస్ రోడ్, పుల్లూర్ నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## విజయవంతమైన హెల్త్ శిబిరం

**మద్దూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్లలో శుక్రవారం రోజు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు అయినా రక్త పరీక్షలు బిపి షుగర్ వంటి వ్యాధులకు సంబంధించి ఆరోగ్య కేంద్రాలకు దగ్గరికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈమెడికల్ శిబిరంలో 150 మంది పేషెంట్లు పాల్గొని పలు రకాల పరీక్షలు చేయించుకున్నారు. వారికి రిపోర్ట్స్ బట్టి తగిన వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీలత, డా. వెంకటేష్, డా.విజయ్‌కుమార్ రెడ్డి, మౌనిక, ఏఎన్ఎం ప్రేమమ్మ, సావిత్రి, అనసూయ, గోవిందమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మల్దకల్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలో శుక్రవారం పెంచికలపాడు గ్రామానికిచెందిన ట్రాక్టర్ తాటికుంట డ్యాం నుంచి ఇసుకని అక్రమంగా మద్దెలబండ గ్రామము మీదుగా మల్దకల్ గ్రామానికి తరలిస్తుండగా మల్దకల్ ఎస్సై నందికర్ గారి ఉత్తర్వులు మేరకు సిబ్బంది తెలుగు లక్ష్మణ మరియు నవీన్ ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా అందులో ఉన్న ఇసుక సంబంధిత అనుమతిపత్రాలు అడుగగా డ్రైవర్ ఎలాంటి పత్రాలులేవని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వచ్చి ఫిర్యాదు చేయనైనది.

## ఇందిరమ్మ ఇళ్ళను

## త్వరగా పూర్తి చేయాలి : సీఈ చైతన్య

**మద్దూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని హనుమ నాయక్ తండలో శుక్రవారం రోజు రాష్ట్ర హౌసింగ్ సీఈ చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన తెలియజేశారు. ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత బాగుంటుందని ఆయన మరీ మరీ తెలియజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు మండల కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరా అమ్మాయిలను ఇవ్వాలని ముఖ్యంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ హరికృష్ణ స్థానిక ఎంపీడీవో రహమతుద్దీన్ ఎంపీడీవో సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 2014 రేషన్ కార్డుల పంపిణీ

◆ పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం ◆ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం ◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



కొత్త రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, ఆగస్టు1 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం మున్సిపాలిటీకి సంబంధించి శుక్రవారం 2014 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో 2014 మంది లబ్ధిదారులకు వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడారేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు. దాదాపు మరో300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్ట బోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరశాఖ అధికారులు విశ్వనాథ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదినిరెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌వర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గంధం రాజశేఖర్, వెంకట్ రాములు యాదవ్, రంజిత్‌కుమార్, వెంకటేష్ సాగర్, దయాకర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, యాపార్ల రాంరెడ్డి, రమణ, సత్య రెడ్డి, రాములుయాదవ్, షకీల్, వేణు, లక్ష్మన్ వార్డ్ ఇంచార్జిలు, మాజీ సర్పంచులు తాసిల్దారులు మురళిగౌడ్, ఎంపిటిఓ రోజా, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**శ్రీరంగాపూర్, ఆగస్టు1ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలానికి సంబంధించి సర్వవర్గ సామూహిక భవనంలో శుక్రవారం నిర్వహించిన తెల్లరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు తూడి మెగారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు పిల్లల పేర్లు రేషన్ కార్డులో చేర్పించలేకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. శ్రీరంగాపూర్ మండలంలో 345 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగాపేర్లు చేర్చిన రేషన్ కార్డుదారులతో కలిపి 2152 మందికి లబ్ధి చేకూరానున్నట్లు, వనపర్తి జిల్లాలో 32942 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరు కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్‌కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కళ ప్రభుత్వం నెరవేర్చిందని కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునికరించడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలి





సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

**గద్వాల టౌన్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జాప్యం కాకుండా త్వరగాపూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్లు పురోగతిపై అలంపూర్ నియోజక ర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డ్ అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా కలసి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థలాల్లో వెంటనే మార్కింగ్ చేసి, ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కేవలంకూలీ మరియు ట్రాక్టర్ రవాణా ఛార్జీ మాత్రమే చెల్లించాలన్నారు. ఇళ్ల వివరాలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ సెక్రటరీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రేణుక

**బిజినేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక అన్నారు. ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ రేణుక మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దుఅనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటామన్నారు. నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహనకల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి సహజసిద్ధమైనవి, సురక్షితమైనవి, పుష్టికరమైనవే కాక సంపూర్ణ ఆహారంఅన్నారు. ఏఎన్ఎం గజవర్ధనమ్మ మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న ప్రోటీన్స్, ఫ్యాట్, క్యాల్షియం తొందరగా గ్రహించబడతాయి అన్నారు. శిశువులను విరేచనాలు నిమోనియా నుండి రక్షిస్తాయిఅని తెలిపారు. అలర్జీ, చెవిలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి దోహదపడతాయి వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, అంగన్‌వాడి కార్యకర్తలు రజియా బేగం, విజయలక్ష్మి, ప్రభావతి, శశికళ, రేణుక సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పార్వతి, జయమ్మ, షమీం పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

● అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య

**అమరచింత ఆగస్టు 1, ప్రభాతవార్త:** కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని అమరచింత మండల బిజెపి పార్టీ అధ్యక్షురాలు, మంగ లావణ్య అధికారులను కోరారు. శుక్రవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె శివారులోని కేజీబీవీ పాఠశాల ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి బిజెపి మండలఅధ్యక్షురాలు మంగ లావణ్య కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను కేజీబీవీఎస్ఓ, ఉపాధ్యాయ బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. గతంలో కేజీబీవీ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురయ్యారని అలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని అలాగే నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. కేజీబీవీ లో పనిచేస్తున్న వర్కర్లు వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె వారిని కోరారు. అనంతరం కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు. ఏబీవీపీ నాయకులు రాజేష్, ఉదయ్‌గౌడు, బిజెపి నాయకులు టైలర్ నరసింహ ఉన్నారు.

## కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### డిపో మేనేజర్‌కు బికేఎస్ నాయకుల ఫిర్యాదు





డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్ / నారాయణపేట ప్రతినిధి ఆగస్టు1 ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ ఓ మహిళపై చేయిసుకున్న కండక్టర్ శంకరమ్మపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నారాయణపేట భారతీయ కిసాన్ సంగ్ నాయకులు ఆర్టీసీ డిపో మేనేంజర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రోజు రాత్రి సమయంలో 6 మంది మహిళలు ఇద్దరు పిల్లలు మద్దూర్ బస్టాండ్ నుండి నారాయణపేట వెళ్లేందుకు బస్సు ఎక్కారు. కండక్టర్ మహిళ ప్రయాణికుల మధ్య ఆధార్‌కార్డు, టికెట్ విషయంలో చర్చించుకున్నారు. ఉన్నట్టుండి మహిళా కండక్టర్ ప్రయాణికురాలు నరసమ్మ పై చేయి చేసు కుంది. కోపంలో ఉన్న కండక్టర్ వారందరినీ దామరగిద్ద పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై వదిలేసి వెళ్ళింది. విషయాన్ని గమనించిన దామరగిద్ద పోలీసులు రోడ్డుపై వదిలేసిన మహిళలను చూసి వేరొక బస్సుకు ఎక్కించి పంపించి మానవత్వం చాటుకున్నారు. నరసమ్మ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. తోటి మహిళా అని చూడకుండా రోడ్డుపై వదిలేసి వెళ్లడం దారుణమైన విషయం అన్నారు. శుక్రవారం రోజు సంబంధిత కంటే కండక్టర్ పై లిఖితపూర్వకంగా ఆర్టీసీ సీఐ అలివేలుకు బాధితులతో పాటు భారతీయ కిసాన్‌సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బికేఎస్ నాయకులు ఆకుల వెంకటప్ప, అనంతరెడ్డి, ప్రభు మీస్కిన్, గొడుగు లక్ష్మినారాయణ, బాల్‌రెడ్డి, రాము, రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, మాజీ సర్పంచ్ లక్ష్మిపూర్ రామ్మోహన్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## నూతన జిల్లా రెవెన్యూ కలెక్టర్‌గా ఎస్.శ్రీను

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు1 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఆర్డీవోగా పనిచేస్తూ పదోన్నతిపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు తీసుకున్న ఎస్ శ్రీను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, ఆగస్టు1 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్ పాడు ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, కవిత, జ్యోతిలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ 87126 70398 ఫోన్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి పాఠశాలకి వచ్చే పోయే సమయంలో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం పోలీసులు జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేస్తాం



బాధితులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

**మద్దూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో పాత బస్టాండ్ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నుంచి చింతల్ దిండే రోడ్డు వరకు 70 ఫీట్ల రోడ్డును వేయడానికి బాధితులు అంగీకరించకపోవడంతో స్థానిక మండల పరిషత్ హాలులో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సమక్షంలో శుక్రవారం రోజు కమిషనర్ శ్రీకాంత్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కోల్పోతున్న బాధితులకు 70 ఫీట్లు కాకుండా కుదించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన తెలియజేశారు .అనంతరం సింగిల్ విండో చైర్మన్ నరసింహ మాట్లాడుతూ ఇల్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్లలో ఇల్లు ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో అధికారులతోని ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని కుదింపు కోసం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేష్ గౌడ్, కూనేసంజీవ్, బర్ల మల్లికార్జున్, గ్రామస్తులు కరణం రాఘవేంద్రరావు, అమర్నాథ్, రహీం, ఖయ్యూం, పేరపల్ల శ్యామ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పద్మశ్రీనగర్ కాలనికి చెందిన జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు పూరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

**దామరగిద్ద, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలోబాగంగా భూములు కోల్పోతున్న దామరగిద్ద మండలం లింగరెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి ఇవాళ తమ చెక్కులను తీసుకోవడం జరిగింది. 11 మంది రైతులకు రూ. 26.5 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాభూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది అని అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణ పేట ఆర్డీవో, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి, దామరగిద్ద తాసిల్దార్ తిరుపతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఈదప్ప, శ్రీనివాస్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు పేట యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, రంజిత్, కుమ్మరి శ్రీనివాస్, మెయిన్ తదితరులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజినేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి కాళ్లకు వలచుట్టుకొని ప్రమాదవశాత్తు మృతి చెందిన బాకీ వెంకట్ రాములు కుటుంబానికి గ్రామ యువకులు చేదోడుగా నిలిచారు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే ఆ కుటుంబానికి తామున్నామంటూ శెట్టి రాజేష్‌కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని మృతుని తల్లి దేవమ్మకు అందించారు. భవిష్యత్తులో సైతం కుటుంబానికి చేదోడుగాఉంటామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ ఉషన్న ,జక్కి వీరస్వామి, జనగే చిన్నయ్య, నాగరాజు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న అధికారులు

**కోయిల్‌కొండ, ఆగస్టు1 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభమైంది. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డిఓ నరసింహులు, అడిషనల్ డిఆర్‌డిఓ ముసాయిదా బేగం, మరో అధికారి స్మృతి, ఎంపీడీవో కాళప్ప, ఏపివో ప్రేమలత, ఏపీవో నరసయ్య, పిఆర్ఏఈ వెంకటేష్, అంబుడుసు పర్సన్ సంతోష్ తదితరులు హాజరయ్యారు. 2024, 25 సంవత్సరానికి గాను మండలంలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీని అధికారులు చేపట్టా రు. చేసిన పనులపై సామాజిక తనిఖీలో విచారణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాని సరిచేసి మాలలకు న్యాయం చేయాలి

**దామరగిద్ద, ఆగస్టు1 ప్రభాతవార్త:** రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా దామరగిద్ద మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు ఆధ్వర్యంలో నిరాశన కార్యక్రమం చేపట్టి, కలెక్టర్ ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్యాంగ్ హనుమంతు మాట్లాడుతూ మాలలకు రోస్టర్ పాయింట్ విధానం వల్ల తీవ్ర నష్టం కలుగుతుందని విద్యా ఉద్యోగాల్లో మాలలు నష్టపోతున్నారు కావున ఆ రోస్టర్ విధానాన్ని సరిచేసి మాలలకు నష్టం కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు పాండు, రాములు, ఎంబిహనుమంతు, సుంగుల వెంకటప్ప, తమ్మప్ప, చెన్నయ్య, రాములు, లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## దేవసేనారెడ్డి సేవలు చిరస్మరణీయం

■ జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం హృదయరాజు

**మల్దకల్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ దేవసేనారెడ్డి ఉద్యోగ విరమణ సన్మానకార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దేవసేనారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మానకి హాజరైన ఇంటర్మీడియట్ విద్యా జిల్లానోడల్ ఆఫీసర్ ఎం. హృదయ రాజు మాట్లాడుతూ సమయపాలనకు, క్రమ శిక్షణకు ఎదుటివారిని గౌరవించడంలో దేవసేనారెడ్డి ఆదర్శప్రాయము అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ జి. కృష్ణ మాట్లాడుతూ వయసులో పెద్దవారైనా సరైన సమయానికి కళాశాలకు వచ్చి విద్యార్థులతో మమేకమవుతు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను బోధిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ మార్గదర్శకంగా ఉన్నారన్నారు. రిటైర్డ్ ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం రఘునాథ్, రిటైర్డ్‌ప్రిన్సిపల్ రంగస్వామి, గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. వీరన్న, సీనియర్ లెక్చరర్ దేవేందర్‌రెడ్డి, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్య లక్ష్మి, రాఘవేందర్, మాధురి, నీలవేని, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్, అధ్యాపకేతరసిబ్బంది ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

**వనపర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎస్టిఎఫ్ఐ (అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల ఫెడరేషన్)జెండాను శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఆర్. రామన్ గౌడు ఎగురవేశారు. ఈనెల 6న కలకత్తాలో జరిగే ఎస్టిఎఫ్ఐ తొమ్మిదవ వార్షిక సమావేశాలు విజయవంతం కావాలని కోరుతూ జెండాఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోడపత్రికను విడుదల చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, డి. కృష్ణయ్య మాటాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కులను కాపాడాలని, వీరి హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వారు ఎండగట్టారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులుకి కే. జ్యోతి, జిల్లా కార్యదర్శి. హామీద్ ,వెంకటయ్య, మల్లికార్జున్, యం. శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను పరామర్శించిన టీచర్స్ జేపీసీ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తల్లి ఆకస్మిక మరణం పొందిన సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా టీచర్స్ జేపీసీ నాయకులు హాజరై కలెక్టర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాతృమూర్తి శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని జేపీసీ నాయకులు తెలిపారు. పరామర్శించిన వారిలో టీచర్స్ జేపీసీ చైర్మన్‌దొడ్ల సత్యనారాయణరెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులు విజయకుమార్, కో చైర్మన్ రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, జిల్లా బాధ్యులు సురేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, లక్ష్మినారాయణ, రవీందర్, ఆంజనేయులు, సీతారాం, సామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**నారాయణపేట టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** శ్రావణ శుక్రవారం సందర్భంగా నారాయణపేటపట్టణంలోని అశోక్‌నగర్ మలలాంబిక దేవి ఆలయంలో ఆలయ అర్చకులు కృష్ణ స్వామి వేద మంత్రాల మధ్య వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చనలు, విశేష అలంకరణ, అభిషేకాలు, మహా మంగళహారతులు చేసి నైవేద్యం సమర్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారి సన్నిధిని చేరుకొని వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటుఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పసుపుతో అభిషేకం

**మక్తల్ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస రెండవ శుక్రవారం పురస్కరించుకొని వాసవి మాతకు 102 కేజీల పసుపుతో అభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళాసంఘం అధ్యక్షురాలు మనసాని సరళ తెలిపారు. ఆలయంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మహిళామణులు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి చేపట్టి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలుమనసాని సరళ మాట్లాడుతూ.. శ్రావణమాసం మొదటి శుక్రవారం లక్ష పుష్పార్చన చేశామని, రెండవ శుక్రవారం సందర్భంగా 102 కేజీల పసుపుతో అభిషేకం చేపట్టామని. ఇక రాబోయేమూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం ఉంటుందని, నాలుగవ శుక్రవారం 102 కేజీల కుంకుమతో అభిషేకం, ఐదవ శుక్రవారం ముత్యాలతో అమ్మవారికి అభిషేకం ఉంటుందని, ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున మహిళలుహాజరై విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ వడ్వాట్ సుజాత, కోశాధికారి శిరీష, సభ్యులు కట్ట ఉషారాణి, కొత్త మీరాబాయి, బోరిశెట్టి పద్మ, కల్వల ప్రసన్న, సృజన, ప్రత్యూష, లంకాల సుజాత, ఇతర మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం కొసం స్థల పరిశీలన

**మల్దకల్ ఆగస్టు1, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థలం పరిశీలన మరియు ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా ప్రారంభించడానికి మల్దకల్ లో గల హరిత టూరిజం హోటల్ ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయుటకు కేంద్రీయ బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని గారు, శి కృష్ణవేణి అసిస్టెంట్ కమిషనర్ప్రాంతీయ కార్యాలయం హైదారాబాద్ కేంద్రీయ, విద్యాలయ సంఘటన్, పాయల్ ప్రియదర్శిని, కంద్రీయ విద్యాలయ కర్నూల్ ప్రిన్సిపల్, హరి ప్రసాద్ టీచర్ కర్నూల్, మండల తహశీల్దారు ఝాన్సీ రాణి, మండల విద్యాధికారి జి సురేష్, విద్యాశాఖ సూపరింటెండెంట్ వీర శేఖర్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారిశాంతిరాజు, మండల సర్వేయర్ హరి కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**నారాయణ పేట, ఆగస్టు1 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డి పల్లి దగ్గర కీ.శే.లయన్ ఘనశ్యామ్ ధరక్ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారుడు లయన్ సంపత్ కుమార్ ధరక్ ప్రభుత్వ వైద్యశాల రోగులకు విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపుగా 500మంది రోగులు మరియు విచ్చేసిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లయన్ సంపత్ కుమార్ మా నాన్న జ్ఞాపకార్థం ఈ విధంగా అన్న దానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు కోన వెంకటేష్, అధ్యక్షుడు, మహేష్ కుమార్ గౌడ్ కార్యదర్శి, రామ్ రెడ్డి కోశాధికారితో పాటుగా సీనియర్ మెంబర్లు కే సుదర్శన్ రెడ్డి, గందె రవికాంత్, మధుసూదన్ రెడ్డి కృపాకర్ రెడ్డి, రఘు బాబు మిర్చి శ్రీను, రవి, సంజీవరెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు1 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ ఆక్ట్, ఆగస్టు నెల 31 వరకు అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటిర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడిఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు.

## ఎస్సీవర్గీకరణతో తీవ్రంగా నష్టపోతున్న మాలలు

**-అచ్చంపేట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు బాలస్వామి**



మాట్లాడుతున్న అచ్చంపేట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు బాలస్వామి

**అచ్చంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీక రణ,రోస్టర్ పాయింట్ల కేటాయింపు విషయంలో మాలాలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని మాలమహానాడు అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు బాల స్వామి అన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రం లో అంబేద్కర్ చౌరస్థలో నల్ల బ్యాడ్జిల్ ధరించి నిరసన తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన వివిధ నోటిఫికెషన్స్‌లో ఎస్సి వర్గీకరణ, రోస్టర్ పాయింట్స్ అమలు చేయడం వాళ్ల మాల సామజిక వర్గ విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే మాల సామజిక వర్గానికి 7శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రోస్టర్ విధానంగా జీవో నెంబర్ 99 తీసుకొచ్చారు, విధానంలో ఎస్సీలకు ముఖ్యంగా గ్రూప్ 3లో ఉన్న మాల, మాల ఉపకులాలు ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, జీవో 99ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోస్టర్ విధానం వలన తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే రోషన్ పాయింట్లను సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అవుట రామకోటి, కుంద మల్లికార్జున్, అనిల్‌కుమార్, కిన్నెర పాండు, పెరుమళ్ళ రాజేష్, నీరటి సత్యం, వెంకట్ నారాయణ, అంజి, ప్రభాకర్, ఆంజనేయులు, స్వామి, వేద వ్యాస్, గిరి, రాము, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జరిగే యూపిఎస్‌సి ధర్నాను విజయవంతం చేద్దాం

**మక్తల్ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మక్తల్ మండలం మంతన్‌గౌడ్ గ్రామంలో ఉపాధ్యాయుల సమీక్షసమావేశం నిర్వహించి విద్యా రంగంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని యుపిఎస్‌సిదశల వారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 5న జరిగే నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను, ఉపాధ్యాయులంతా కదిలి వచ్చి, విజయ వంతం చేయాలని జిల్లా ఉపాద్యాయ సంఘం డిటిఎఫ్ కోరింది. విద్యారంగంలో గూడు కట్టుకున్న సమస్యలన్నీటికి సంఘటిత ఉద్యమాలే పరిష్కారాన్ని చూపుతాయని 317 జీవన స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు వారి సొంత జిల్లాలకు పంపడంతో పాటు పెండింగ్లో ఉన్న డి ఏ.పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి. జిల్లాలకు డీఈఓ పోస్టులను, రెవెన్యూ డివిజన్లకుడిప్యూటీ డిఈవో పోస్టులను, మండలానికి ఎంఈఓ పోస్టులను మంజూరు చేస్తూ, ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరాన్ని గుర్తించి, తప్పకుండా ఈ ధర్నాలోపాల్గొని విజయవంతం చేయండనీ కోరారు. ఈ కార్యక్రమంలోడి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిసూర్యచంద్ర, మక్తల్‌మండలఉపాధ్యక్షులు అశోక్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఉన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ. రవీందర్

**అమరచింత ఆగస్టు1, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ అమరచింత పట్టణ కార్యదర్శి ఏ రవీందర్ ఆరోపించారు. శుక్రవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని 4, 8 వార్డుల్లో ఇల్లు లేని పేదలను కలిశారు. 8వార్డులో నూర్జహాన్ బేగం, మలేఖ బేగం, షాహిన్ బాధితులు తమకు స్థలం ఉన్న ప్రభుత్వం ఇల్లు కేటాయించలేదని సిపిఐ నాయకులతో వాపోయారు. అనంతరం నాలుగో వార్డులో సామేలు అనే నిరుపేదను కలిశారు. ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని పూరి గుడిసెను తొలగించి ఖాళీస్థలం అధికారులకు చూపించిన నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకోలేదని బాధితుడు సామేలు వాపోయారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో గురువారం రాత్రి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తూ అర్హులైన పేదలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు పంపిణీ చేస్తుందని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. పట్టణంలో ఎంతోమంది అర్హులైన పేదలు ఉన్న వారికి ఇల్లు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పట్టణంలోని 10వార్డుల్లో నిరుపేదలు చాలామంది అర్హులు ఉన్నారని వారి అందరిని గుర్తించి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తునఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ పట్టణ కార్యదర్శి భాస్కర్ జిల్లా నాయకులు శ్యాంసుందర్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ పాల్గొన్నారు.

## ఆబిద్ హుస్సేన్ సేవలు మరువలేనివి : ఎంఈఓ



**భూత్పూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుడిగా ఆబిద్ హుస్సేన్ సేవలు మరువలేనివని భూత్పూర్ మండల విద్యాధికారిణి ఉషారాణి అన్నారు. శుక్రవారం భూత్పూర్ మండలం తాటికొండ హరిజనవాడ పీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీవిరమణ పొందిన ఆబిద్ హుస్సేన్ , జిల్లా రిసోర్స్ పర్సన్‌గా కూడా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారని, పదవీ విరమణ సన్మాన కార్యక్ర మానికి ఎంఈఓ హాజరై పదవీ విరమణ పొందుతున్న ఆబిద్‌హుస్సేన్‌ను పూలమాలలు, శాలువల తో ఎంఈఓ ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉంటుందని, పదవీ ఉన్నన్ని రోజులు మంచి క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేసే అందరి మన్నల్ని పొందినవారే ధన్యులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్, పాలమూరు కవన వేదిక అధ్యక్షుడు రవిచంచల, తాటికొండ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు, సీఎంఓ బైకాని బాలు యాదవ్, పీఎస్ ప్రధానోపాధ్యాయుడు సురేష్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు రాఘవేంద్ర తదితర ఉపాధ్యాయులు పాల్గొని ఆబిద్ హుస్సేన్ సేవల్ని కొనియాడారు.

## భరతనాట్య నృత్య ప్రదర్శన



**ఊట్కూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల వాసులు పూజారి అలేఖ్యగౌడ్, (అడ్వకేట్) భర్త పూజారి సమర సింహా గౌడ్ (ఆర్టీసీ) పుత్రిక పూజారి ఆధ్యశ్రీ గౌడ్ భరతనాట్య ప్రదర్శన యాదాద్రిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినశ్రీలక్ష్మి నరసింహ స్వామి జన్మనక్షత్రం పర్వదినాన గిరిప్రదక్షిణ మహోత్సవం నిర్వహించారు. శ్రీ వేంకట అన్నమాచార్య సేవట్రస్ట్ సంస్కృతీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ తాళ్లపాక అన్నమా చార్యుల వారి ద్వాదశ తరము అన్నమయ్య సేవ తెలంగాణ డైరెక్టర్ మీనాక్షి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆధ్యనృత్యాలయా నాట్యా చారిణి గురువర్యులునారాయణపేట జిల్లా సంస్కృతిక సమైక్య భారతి అధ్యక్షులు, మక్తల్ ఆధ్యనృత్యాలయ ఫౌండర్ జోషి హారతి గోపాలచార్య ఆశీర్వచనంతో దిగువ గోపురము వద్ద నిర్వహించబడిన సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

**● ఎరువులు ఎమ్మార్పి రేట్ల కంటే అధికంగా అమ్మితే కఠిన చర్యలు : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



శ్రీరంగాపురంలో స్టాక్ నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్

**పెబ్బేరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయి కాబట్టి రైతులకు ప్రస్తుతం అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కొనుక్కోవాలని కలెక్టర్ సూచించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని కిసాన్ జంక్షన్ ఫర్టిలైజర్ షాపు, శ్రీరంగాపూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్‌లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. యూరియా 45 కిలోల బస్తాలు రూ. 266 చొప్పున, నానో యూరియా డబ్బాకు రూ. 265 చొప్పున అమ్ముతున్నట్లు ఫర్టిలైజర్ దుకాణందారు వివరించారు. స్పందించిన కలెక్టర్ ఎరువులు యం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు ఉంటాయని చెప్పారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని అవసరానికి మించి ఇచ్చి కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలనిచెప్పారు. పెబ్బేరు అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, శ్రీరంగాపురం ఏవో హైమావతి పాల్గొన్నారు

## మున్సిపాలిటి పరిధిలో 100 రోజుల ప్రణాళిక పనుల పరిశీలన



మొక్కలను నాటి నీరు పోస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మున్సిపాలిటిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపడుతున్న పను లను, కార్యక్రమాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ బి.సంధ్య, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పరిశీలించారు. అందులో భాగంగా వనమహోత్సవం కార్యక్రమంను దేవరకొండ రోడ్డులో గల మహాత్మా జ్యోతిరావు బాలికల కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం వ్యాస రచన పోటీలులో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న బకాయి ఆస్తి పన్నులను 100 రోజులు చేయాలనీ, వ్యాపార సముదాయలకు ట్రేడ్ లైసెన్స్‌లను ఇవ్వాలని, పలు సూచనలు అందించారు. మున్సిపాలిటి పరిధిలో నిర్మాణంజరుగుతున్న వాటర్ ట్యాంకులను పరిశీలించి ఆదే విధం గా డిఆర్ సిసి కేంద్రాన్ని సందర్శించి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసే విధానంపై తడి చెత్తతో కంపోస్టింగ్ చేసే విధానంపై పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆమె వెంట ఏఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ రాజకుమారి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగన్న, మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల ప్రిన్సిపాల్ ప్రిన్సి పాల్ యామిని, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ఆఫీసర్లు, పుర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కు అందజేత



**నారాయణ పేట, ఆగస్టు1 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో బేస్మెంట్ లెవెల్ కంప్లీట్ అయిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన బల్ల వెంకటమ్మకు కోటకొండ గ్రామం స్పెషల్ ఆఫీసర్ రాములు చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలోని మిగతా లబ్ధిదారు త్వరగా వారి ఇంటిని పూర్తిచేస్తే వారికికూడా చెక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కోటకొండ తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, జయలక్ష్మి, కెంచె శ్రీను, వెంకట్ రాములు గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ శాఖ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్ల రాజు ప్రభంజన్ రావ్, సిపిఎం పార్టీ నాయకులు బాలప్ప, దస్తప్ప, బిల్ కలెక్టర్ నరసింహ, ఏఎన్ఎం అనురాధ, అంజమ్మ, నరసమ్మ, కృష్ణవేణి, కల్పనా, వెంకటేశ్వరి, జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ బుగ్గమ్మ, రుక్మిణి, అంజమ్మ, వెంకట్‌లక్ష్మి గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

నిలబెట్టే సంస్కృతి పోయిందన్నారు. ఈ ప్రాంతం గురించి ఆలోచించాలి అన్నారు. బీడు వారిన ఈ ప్రాంతం జీవో 69 ద్వారా 39వేల ఎకరాలకు అందించే సాగునీటితో పచ్చగా మా రుతుందని, ప్రస్తుతం ఉట్కూర్ పేదలు ఇతర ప్రాంతాలకు కూలీ పనికి వెళ్తున్నారని, ఎత్తిపోతల పథకం పూర్తయితే ఇతర రాష్ట్రాల నుంచి ఉ ట్కూర్‌కు కూలీలు వలస వస్తారన్నారు. దేశంలో 28 రాష్ట్రాల లో రేషన్ కార్డులకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుంటే కేవలం మన రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి వరి వేస్తే ఉరి కాదు సిరి అని చెప్పి సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు అదనంగా 500 బోనస్ ఇచ్చి రైతులతో వరి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఒక్క మక్తల్ నియోజక వర్గంలోనే రూ. 39 కోట్ల రూపాయలు బోనస్‌ను రైతులకు అందజేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే రూ. 363 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఉట్కూర్ మండలంలో నెలకు ఉచిత విద్యుత్ బిల్లులు రూ. 40 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని చెప్పారు. ఇప్పుడు మండలానికి ఇస్తున్న కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు 5045 మందికి ఒకరికి 6 కిలోల చొప్పున ఇచ్చే 30,624 కిలోల సన్న బియ్యం పంపిణీకి నెలకు ప్రభుత్వం రూ. కోటి 40 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. మహిళా సంఘాలకు రూ. 20లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. అలాగే మహిళా సమాఖ్య సంఘానికి 30 లక్షల ఇచ్చి సంఘం తరపున 6 లక్షలు చెల్లిస్తే రూ. 36 లక్షలతో బస్సును కొని ఇచ్చి, ఆ బస్సును ఆర్టీసీకి అద్దెకివ్వడం ద్వారా ఆ మహిళాసంఘానికి నెలకు 2.10లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి గా మహిళా సంఘానికి పెట్రోల్‌బంక్‌ను నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్యకు కేటాయించగా, నారాయణపేట సింగారంచౌరస్తాలో పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నారన్నారు. మండలానికి ఓ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. గత పదేళ్లలో ఒక్కరేషన్ కార్డు, ఒక్క ఇల్లు రాలేదన్నారు ఉట్కూర్ మండల ప్రజలు ఇన్నేళ్లు పడ్డ బాధచాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి, అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని మంత్రి స్పష్టంచేశారు. ఆర్డీఓ రామచంద్ర నాయక్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహముతుల్లా, హౌసింగ్ పీడీశంకర్‌నాయక్, డీఎస్ఓబాలరాజ్, ఇంచార్జీ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ ధనుంజయ్‌గౌడ్, తహసిల్దార్ సింధూజ, రెవెన్యూఅధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మినరల్ (లెస్) వాటర్

మొదటి పేజీ తరువాయి భాగం..

మధ్య వేలఫీట్ల లోతులో బోరువేసి, నిబంధనలు పాటించకుండా ప్లాంట్‌లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో తూతూమంత్రంగా బోరు నీటిలో కొన్ని కెమికల్ కలిపి నీరు సరఫరా చేస్తు న్నారు. నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్‌పై అధికారులు తనిఖీలు నిర్వహించి అన్ని పోషక విలువలతో కూడిన మిశ్రమాలు, లవణాలు కలిగి ఉన్నాయని నిర్ధారించి చెప్పే పరిస్థితుల్లో అధికారులు లేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ నిబంధనలు పాటించకుండా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

**బీఐఎస్ నిబంధనలకు మంగళం :** ఒక ప్లాంట్ ఏర్పాటు కోసం సుమారుగా రూ. 30 లక్షలు నుంచి రూ. 40 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. నాణ్యమైన పాలిథిలిన్, పాలీ ప్రొఫైలెన్ తో తయారుచేసిన నీటిడబ్బాలు మాత్రమే వాడాలి. నిత్యం నీటిని నాణ్యత పరిశీలించేందుకు కెమిస్ట్రీ ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇదేంలేకుండా ఒక రేకుల షెడ్డు, సింథటిక్ ట్యాంక్స్ రూ. 2 లక్షలతో నీటిశుద్ధి యంత్రంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దుస్థితి నెలకొన్నది. నిబంధనల ప్రకారం పదిసార్లకు పైగా చేయాల్సిన శుద్ధి ప్రక్రియను నాణ్యతలేని రసాయనాలను వాడి 1,2 సార్లు శుద్ధి చేసి డబ్బాలు నింపుతున్నారు. చౌక రసాయనాలు వాడి 20లీటర్ల డబ్బాను రూ. 15 నుంచి రూ. 25 వరకు విక్రయిస్తున్నారు.

**కలుషితంగా నీటి సరఫరా డబ్బాలు :** రెండు, మూడు దశల్లో కడగాల్సిన నీటి డబ్బాలను కడగకుండానే ఆటో ట్రాలీలో ఉంచి వాటర్ నింపుతున్నారని తెలుస్తోంది. వాటిని హోటల్లో గృహ సముదాలకు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అక్కడ నీటిని వాడేలోపు మరోరోజు నిల్వ ఉండడంతో నీటిలో సూక్ష్మజీవులు ఉత్పన్నమై తాగిన వారికి ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే వైద్య నిపుణులు మినరల్ వాటర్ తాగడంతో మోకాళ్ల నొప్పులు వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నో సందర్భాల్లో తెలియజేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఎంత మోతాదులో రసాయనాలు కలపాలో తెలియకపోవడంతో వారు చేసే తప్పిదాల వల్ల ప్రజలకు గొంతు కీళ్ల నొప్పులు శరీరం తేమ కూలిపోవడం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

**అధికారు పర్యవేక్షణ ఎందుకు లేదో? :** నిబంధనలు పాటించకుండాఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్స్‌పైఅధికారుల దృష్టి కరువైంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను కట్టడి చేయాలని నీటిశుద్ధి ప్రక్రియ చేయకుండా నిర్వహిస్తున్న ప్లాంట్లను తనిఖీ చేసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యత ప్రమాణాలను అతిక్రమించి నిర్వహిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మవారి ఆలయంలో ఆభరణాల చోరీ

మొదటి పేజీ తరువాయి భాగం..

ముఖం, రెండు హస్తాలు, ముక్కెర, గొలుసు, వడ్డానం, కిరీటం మొత్తం కలిపి 1.5 కిలోలు దీని విలువ రూ1.20 లక్షలు విలువచేసే వెండి, బంగారు ఆభరణాలను దోచుకెళ్ళారని ఎస్ఐ తెలిపారు. ప్రతిరోజు లాగే ఆలయాన్ని శుభ్రం చేసే నీరెంటీ కల్పన శుక్రవారం తెల్లవారు జామున గుడిలోకి వెళ్ళగా గర్భగుడి తలుపులకు వేసిన తాళం విరగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఆలయంలో చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలోని స్థానిక దేవాలయాల్లో దేవస్థాన కమిటీ సభ్యులు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. తరచుగా ఇలాంటి ఘటనలు మండలంలో జరుగుతున్నాయని ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధులలో పోలీస్‌శాఖ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దొంగతనాలు, యువత చేసే అల్లర్లను అరికట్టేందుకు సీసీకెమెరాలు ఎంతో దోహదపడతాయి. ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల్లో దేవాలయాలు, ప్రార్థన మందిరాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు పోలీస్ శాఖను కోరుతున్నారు. మద్దూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి వెండి కన్నులు, కోరమీసాలు గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కోరుతున్నారు.

## నూతన మున్సిపల్ భవన పనుల పరిశీలన

**అచ్చంపేట, ఆగస్టు1 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవన్‌లో చేపడుతున్న పనులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించారు. మిగిలిన పనులను త్వరగ పూర్తి చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, కావున అధికారులు ప్రజాప్రతినిధులు త్వరగా పనులను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, మున్సిపల్‌శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సేవలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత, చెట్లు లేనిదే జీవరాశి ఉండదు. చెట్ల వల్లనే మనకు శుద్ధమైన ఆక్సిజ న్ లభిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని కాపాడాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా సంగం బండలో ప్రారంభించిన కన్నతల్లి పేరుమీద మొక్కలు నాటే కార్యక్రమంను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. నేను కూడా మా తల్లి రాములమ్మ పేరుతో మొక్కను నాటుతున్నాను. మీరు కూడా మీతల్లుల పేరుతో మొక్కలు నాటి వాటిని రక్షించాలి అని విద్యార్థులకు సూచించారు. అలాగే సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకుఈవిధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీఆర్‌డీవో, ఎంపీడీవో, ఏపీఓ, ఈసీలు, తహసీల్దార్లు, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మక్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కార్యదర్శులు, అటవీశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇసుక లోడింగ్ రవాణా చార్జీలను లబ్ధిదారులు భరించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకానికి అవసరమైన ఇసుక సరఫరా కోసం తుమ్మిళ్ల ప్రాంతంలో ఉన్న ఒక ఇసుక రీచ్‌ను గుర్తించినట్లు తెలిపారు. రేట్ చార్ట్‌ను సిద్ధం చేసి, లబ్ధిదారుల జాబితాను త్వరగా సమర్పించినట్లయితే ఉచితఇసుకను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేసేందుకు వీలు పడుతుందని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి 25 క్యూబిక్ మీటర్లఇసుక అందించనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులకు మట్టిని ఇప్పటికే పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇసుక రవాణాకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా లేదా సొంత ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీకాశీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మొబైల్ అందజేత

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలానికి చెందిన గోపి పోగొట్టుకున్న ఫోన్ సిఈఐఆర్ పద్ధతి ద్వారా కనిపెట్టి స్థానిక ఎస్సై నాగన్న తిరిగి బాధితునికి తన ఫోన్ శుక్రవారం అప్పగించారు. గోపి గత తేదీ ఏప్రిల్ నెలలో ఉదయం 10 గం. లకు దేవరకద్ర బస్‌స్టాప్ దగ్గర బస్సు ఎక్కే సమయంలో మొబైల్ మిస్సయింది. మొబైల్ పోగొట్టుకొని పోవడంతో దేవరకద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీ సులు రికవరీ చేయడంతో సిఐఆర్ పద్ధతి ద్వారా ఆ ఫోన్ కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో దేవరకద్ర ఎస్సై నాగన్న, బాధితునికి ఫోన్ అందించారు. పోయిన మొబైల్ ఫోన్ తనకు మళ్ళీదొరికినందుకు దేవరకద్ర ఎస్సై నాగన్నకు, పోలీస్ సిబ్బందికి, గోపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శేరుపల్లి(బి)లో డ్రైడే



**భూత్పూర్, ఆగస్టు1 ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు శేరుపల్లి(బి)లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్‌తో పాటు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంధి పాల్గొన్ని వార్డుల్లోని చెత్తాచెదారాలను తొలగించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో డీడీటీనిచల్లి వార్డు ప్రజలకు ఆరోగ్య నియమాలు వివరించారు. పాత టైర్లు, డ్రమ్ములలో నిల్వ నీటిని పారవేశారు. మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ మైక్‌ద్వారా ఆరోగ్య నియమాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్, మున్సిపల్ సూపరిన్‌టెండెంట్ నర్సింహులు, ఉద్యోగులు రాజశేఖర్‌తో పాటు వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**ఊట్కూర్, ఆగస్టు1 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల బిజెపి అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన పత్రిక సమావేశం ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్, మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో అర్హులకు మాత్రమే ఇండ్లు కేటాయించాలని మొదటి విడతలో కేటాయింపు చేసిన ఇండ్లలో మండలంలోని చాలా గ్రామాలలో అధిక భూమి ఉండి ఇండ్లు ఉన్నవాళ్లకూడా ఇండ్లు కేటాయించడం జరిగింది. ఇప్పటికైనా అనర్హుల జాబితాను తొలగించి పార్టీలకతీతంగా ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఇందిరమ్మ ఇండ్లపై ఉద్యమం చేయాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా రూపాయలు160000 విభినిబిళి ద్వారా రూపాయలు 38000 స్వచ్ఛభారత్ మిషన్ టాయిలెట్ నిర్మాణం కోసం రూపాయలు 12000 ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించడం జరుగుతుంది. రెండో విడతలో పార్టీలకతీతంగా ఎమ్మెల్యే, మండలంలోని అన్ని గ్రామాలకు ఇండ్లు కేటాయించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి డి హనుమంతు, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, సీనియర్ నాయకులు ఆశప్ప ,మాజీ మండల అధ్యక్షులు బి రమేష్, మరియు సీనియర్ నాయకులువెంకటయ్య, రోష్టప్ప ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## బిజ్వార్ పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**దేవరకద్ర, ఆగస్టు 1 ప్రభాతవార్త:** బిజ్వార్ శ్రీ అంబాత్రాయ త్రిశక్తి పీఠం పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామి ఆశీర్వాదం తీసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్. కోయిల్ సాగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరుతూ ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని కోయిల్ సాగర్ చందు గౌడ్ పేర్కొన్నారు. చందు గౌడ్ జన్మదిన సందర్భంగా నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని బిజ్వార్ పీఠాధిపతి అంబాత్రాయ త్రిశక్తి పీఠం ఆదిత్య పరాశ్రీ స్వామి దీవించారు.